# చేగుంట మండల కేంద్రంలోని శ్రీ మహంకాళి మాత దేవాలయ ఆషాడ మాస బోనాల జాతర ఉత్సవాలు.





**చేగుంట, జూలై 19,మెదక్ టుడే న్యూస్:** చేగుంట మహంకాళి మాత దేవాలయ ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు, ఉత్సవాల్లో భాగంగా నేడు గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవాచనము, హోమము, పూర్ణహుతి, తో పాటు స్థానిక హనుమాన్ దేవాలయం నుండి 108 కలశములచే ఊరేగింపుగా శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి దేవాలయం వరకు వచ్చి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు, అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షుడు ఉసికె శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి నుండి ఈ నెల 22వ తేదీ వరకు దేవాలయ వార్షికోత్సవ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని చేగుంట ప్రజలే కాకుండా వివిధ మండలాల నుండి భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు, ఆదివారం అమ్మవారికి బోనాల ఊరేగింపు ఉంటుందని అదేవిధంగా సోమవారం ఫలహార బండి ఊరేగింపు చేయడం జరుగుతుందని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు పాత్రులై అమ్మవారి కృపా కటాక్షాలు పొందాలని ఆయన కోరారు, అమ్మవారు కృపా కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసే పాడిపంటలు బాగుండాలని వారు అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఉసుకె శ్రీనివాస్ తో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# చేగుంట నాయి బ్రాహ్మణ అధ్యక్షుని 28 వ జన్మదిన వేడుకలు



**చేగుంట జూలై 19 మెదక్ టుడే న్యూస్ :** చేగుంటమండల కేంద్రంలో నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు మియాపురం మధు జన్మదిన వేడుకలు సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది సంఘ సభ్యులు అందరూ కలిసి శాల్వాతో సన్మానం చేసి కేక్ కట్ చేపించడం జరిగింది.తను కుటుంబసభ్యులతో నిండు నూరేళ్లు సంతోషంగా సుఖసంతోషాలతో ఉండాలని అందరూ కోరుకున్నారు.

# జూలై 21 సోమవారం బోనాల పండుగ సెలవు



**దినాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్లో నిర్వహించే .ప్రజావాణి కార్యక్రమం ఉండదని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.**

**మెదక్ జులై 19 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** బోనాల పండుగ ప్రభుత్వ సెలవు దినంగా ఉన్నందున ప్రభుత్వ కార్యాలయాలు ఉండవని ,వివిధ శాఖల అధికారులు అందుబాటులో ఉండరు ఈనెల 28వ తేదీ సోమవారం యధావిధిగా కలెక్టరేట్లో ప్రజావాణి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈనెల 21 సోమవారం ప్రజావాణి కార్యక్రమంపై కలెక్టర్ మాట్లాడుతూ బోనాల పండుగ ప్రభుత్వ సెలవు దినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ఉన్నందున అధికారులు ఎవరూ అందుబాటులో ఉండరని తెలియజేస్తూ, ఈనెల 28వ తేదీ సోమవారం యధావిధిగా కలెక్టరేట్లో ప్రజావాణి కార్యక్రమం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇట్టి విషయాన్ని ప్రజలందరూగమనించి21సోమవారం కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని సహకరించాలన్నారు

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ బిజెపి జిల్లా నాయకులు





**మెదక్ జులై 19 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

మెదక్ పట్టణం రాందాస్ చౌరస్తాలోశనివారం నాడు మెదక్ రింగ్ రోడ్డు మంజూరు చేయించిన ఎంపీ రఘునందన్ రావుకు మంజూరు చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి చిత్ర పటంకు పాలాభిషేకం చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ మెదక్ జిల్లా బిజెపి నాయకులు ఎన్ హెచ్ 765 డి, హైదరాబాద్ ఓఆర్ఆర్ నుంచి మెదక్ సెక్షన్ వరకు 63 కి,మీ ఎన్హెచ్ -765 డి, మెదక్ బైపాస్ నిర్మాణం ఇది 7 కిలోమీటర్లు ఉండనుందియం,పి.గా గెలిచిన ఏడాది కాలంలోనే పై రోడ్లు విస్తరణలో కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి మంజూరు చేయించిన మెదక్ పార్లమెంట్ పరిధిలో అనేక సోలార్ లైట్లు మెదక్ పార్లమెంట్ పరిధిలోని ప్రతి నియోజకవర్గానికి అంబులెన్సులు చేగుంట అక్కన్నపేట్ రైల్వే బ్రిడ్జిలు నిర్మించడం జరిగింది మెదక్ జిల్లా లో రైల్వే స్టేషన్ సాధించడం జరిగింది తూప్రాన్ మండలలో పోస్ట్ ఆఫీస్ ప్రారంభంఇలా రఘునందన్ రావు గెలిచిన ఏడాది కాలంలోని ఎన్నో అభివృద్ధి పనులు కార్యక్రమాలు మెదక్ పార్లమెంట్ పరిధిలో చేయించినందుకు.మెదక్ పార్లమెంట్ సభ్యులు కు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఎల్.ఎన్ రెడ్డి ఓబీసీ మోర్చా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్ గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ కిసాన్ మోర్చా ఏసి రెడ్డి ఓబీసీ మోర్చా శివ జిల్లా నాయకులు రంజిత్, లోకేష్, రమేష్, కల్కి నాగరాజు, మెదక్ పట్టణ అధ్యక్షులు ప్రసాద్ మెదక్ మండల అధ్యక్షులు వీణ హవెలి ఘనపూర్ మండల అధ్యక్షులు వదలపర్తి శ్రీనివాస్ మండల నాయకులు రాము, విటలేష్, మధు, శ్రీనివాస్, భాను, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# విద్యుత్ షాక్ తో పంచాయతీ కార్మికుడు మృతి

**మెదక్ జిల్లా హవేలీ ఘనాపూర్ మండలం జులై 19 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**



మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ మండలం కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు విద్యుత్ శాఖతో మృతి చెందారు. స్థానికుల వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ముగ నర్సింలు గ్రామపంచాయతీ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. శుక్రవారం గ్రామంలోని ఎస్సీ కాలనీ లో గ్రామపంచాయతీ మోటార్స్ స్టార్టర్ ను బిగిస్తుండగా విద్యుత్ షాక్ గురైనట్లు స్థానికులు తెలిపారు . స్థానికులు వెంటనే స్పందించి ఏరియా హాస్పిటల్ కి తరలించగా వైద్యులు మరణించినట్లు పరిగణించారు .

# మా యొక్క సమస్య తీర్చండి సారు అంటున్న ఏడవ వార్డు కాలనీవాసులు

**చేగుంట జూలై 19 మెదక్ టుడే న్యూస్**

చేగుంట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఎదురుగా ఉన్న శ్రీనివాస నగర్ కాలనీలో ఏడవ వాడు గల్లీలో వర్షం నీరు ఆగిపోయి నడవడానికి చాలా ఇబ్బందికరంగా ఉందని గల్లీలో ఉన్న ప్రజలు చెబుతున్నారు అక్కడ ఉన్న ఒక ఆవిడ మాట్లాడుతూ నేను 40 సంవత్సరాల నుండి ఈ గల్లీలో ఉంటున్నాను సరైన మురళి లేదు సరైన రోడ్డు లేదు వాడు మెంబర్ కు చెప్పిన రావడం లేదు గ్రామపంచాయతీ ఈవో దగ్గరకు వెళ్లిన ఒకసారి వచ్చి నీళ్లను చూసి అట్టే వెళ్లిపోయినాడు



మీకు దండం పెడతా నేను ఇక్కడికి రాను మీరు పైసలు పెట్టి పోసుకొని వెళ్లి ఇస్తాను అని అన్నాడు. ఇక సఫై కార్మికులు వస్తారు సగం సగం పనిచేసే వెళ్లి పోతారు నేను చనిపోతే ఎలా తీసుకెళ్తారు ఈ నీటి నుండి నీటి గుండా తీసుకెళ్తారా, ఈ గల్లీలోకి పీర్ల పండుగ వస్తే మీరు కూడా రాదు మేము మొక్కులు తీసుకోవాలంటే ఎలా, ఇక్కడ నుండి బతుకమ్మలు ఎలా వెతికి వెళ్ళాలి బోనాలు ఎలా తీసుకెళ్లాలి అని గల్లీ లో ఉన్నవారు బాధపడుతున్నారు. ఉంటున్న జనాలు కూడా ఇదే చెప్తున్నారు

# సమాజ హితం కోసమే పోలీసు వ్యవస్థ

**నో బ్యాగ్ డే సందర్భంగా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్**

**పాపన్నపేట,జులై,19, మెదక్ టుడే న్యూస్:**





పోలీసు వ్యవస్థ అనేది సమాజం హితం కోసం పనిచేస్తుందని పాపన్నపేట ఎస్సై సారా శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. శనివారం నో బ్యాగ్ డే పురస్కరించుకొని పాపన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు స్థానిక పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎస్ఐ తో పాటు పోలీస్ సిబ్బంది సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎస్సై శ్రీనివాస్ గౌడ్ పోలీస్ స్టేషన్ కు సంబంధించిన అన్ని విభాగాల గురించి, వారి విధుల గురించి వివరించారు. పిర్యాదుదారులు వస్తే ఎలా వ్యవహరిస్తారు , ఎస్సై విధులు ఎన్ని రకాలుగా ఉంటాయి ,పోలీస్ వ్యవస్థ సమాజం కోసం ఎలా పని చేస్తుంది తదితర విషయాల గురించే కాకుండా సైబర్ నేరాల నుండి ఎలా రక్షించు కోవాలి, రోడ్డు ప్రమాదాల పాడిన పడకుండా ఏలాంటి జాగ్రత్తలు పాటించాలి తదితర విషయాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా అర్థమయ్యే రీతిలో వివరించారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం వెంకటేశం ఉపాధ్యాయులు , అంజా గౌడ్ , ప్రవీణ్, భట్టునాగరాజు,నింగప్ప,మోహన్ రావు ,రమేష్ , శ్రీహరి , శ్రవణ్ , పోలీస్ పాల్గొన్నారు.

# పజ్జూరు కృష్ణారెడ్డి స్ఫూర్తితో ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా పోరాడుదాం

**సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు డేవిడ్ కుమార్**




**నల్లగొండ** పజ్జురు కృష్ణారెడ్డి స్ఫూర్తితో ఆపరేషన్ వ్యతిరేకంగా పోరాడాలని సిపిఐ( ఎం ఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు డేవిడ్ కుమార్ పిలుపునిచ్చారు. 2000 సంవత్సరంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సరసన పల్లిలో జరిగిన బూటకపు ఎన్కౌంటర్లో అమరుడైన కామ్రేడ్ పజ్జూరు కృష్ణారెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో నార్కట్పల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో ప్రదర్శన నిర్వహించి, కామ్రేడ్ కృష్ణారెడ్డి సంతాపసభ నిర్వహించారు. అనంతరం సరసన పల్లి అమరవీరుల స్మారకా స్తూపం వద్ద రాష్ట్ర నాయకులు డేవిడ్ కుమార్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగ డేవిడ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ కృష్ణారెడ్డి పీడిత ప్రజల విముక్తి కోసం, దున్నేవానికి భూమి నినాదంతో పార్టీ ఇచ్చిన పిలుపునందుకొని సరసనాపల్లి ప్రాంతంలో దలకమాండర్ గా అజ్ఞాత జీవితం కొనసాగించాడని కొనియాడారు. నాటి నరహంతక చంద్రబాబు ప్రభుత్వం విప్లవకారుల పైన తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి సరసనాపల్లిలో సేదతీరుతున్న నిరాయుధులైన కృష్ణారెడ్డి దళంపై ఏకపక్షంగా దాడులు జరిపి ముగ్గురిని హత్య చేసిందని తెలిపారు. కృష్ణారెడ్డి తో పాటు రాజు, భరత్ లు ప్రాణాలర్పించారని తెలియజేశారు. నాడు ఇందిరాగాంధీ ప్రభుత్వం ఎమర్జెన్సీని విధించి వేలాదిమంది విప్లవకారులను అత్యంత క్రూరంగా హత్య చేసిందని, 50 ఏళ్ల తర్వాత బిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆపరేషన్ కగార్ పేరిట వేలాది ఎకరాల అడవులను అదాని, అంబానీలకు కట్టబెట్టడం కోసం అడవుల నుండి ఆదివాసీలను గెంటివేస్తున్నదని, అందులో భాగంగానే విప్లవకారులను అత్యంత క్రూరంగా ఎన్కౌంటర్ల పేరిట హత్యలు గావిస్తున్నదని విమర్శించారు.ఎమర్జెన్సీ విధించకుండానే అత్యవసర చీకటి పాలనను మోడీ ప్రభుత్వం కొనసాగిస్తున్నదని తెలిపారు. తక్షణమే బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. నాజీ హిట్లర్ తరహాలో మోడీ పాలన కొనసాగితే హిట్లర్కు పట్టిన గతే మోడీ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. కామ్రేడ్ కృష్ణారెడ్డి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ ప్రజా పోరాటాల్లో భాగస్వామ్యం కావాలని, కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, దివాలా కోరు విధానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు ఈ సభలో పజ్జూరు కృష్ణారెడ్డి జీవిత సహచరిని, పి ఓ డబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి పజ్జూరు ఉపేంద్ర, సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి అంబటి చిరంజీవి, జిల్లా అధ్యక్షులు జ్వాలా వెంకటేశ్వర్లు, అరుణోదయ రాష్ట్ర నాయకులు ఏమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పి వై ఎల్ జిల్లా నాయకులు బి.వి చారి, అనిల్, వెంకన్న, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి పోలే పవన్, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొంగరాల నరసింహ, బొమ్మిడి నగేష్, న్యూడెమోక్రసీ నాయకులు సిలువేరు జానయ్య, అంబటి వెంకటేశం, వేముల శంకర్, బూరుగు సత్తయ్య, కల్లూరి అయోధ్య, ప్రవీణ్, అశోక్ ,పిట్టల అనిల్ పాల్గొన్నారు.

# ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా స్థానిక కృష్ణవేణి స్కూలు ఆధ్వర్యంలో





**చేగుంట జూలై 19 మెదక్ టుడే న్యూస్** చేగుంట పట్టణ కేంద్రంలో స్థానిక శ్రీ కృష్ణవేణి టాలెంట్ హై స్కూల్ లో తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బోనాల పండుగ సందర్భాన్ని పురస్కరించుకొని ఆషాడ మాసం చివరి ఆదివారం సెలవు అయినందున ముందస్తుగా పాఠశాలలోని విద్యార్థులు అమ్మవారి వేషధారణలో పోతరాజు విన్యాసాలతో మన సాంప్రదాయం గుర్తుచేస్తూ అందరిని ఆకట్టుకునేలా అలరించారు. ఇట్టి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయాల దుస్తులతో అందరినీ ఆకట్టుకునేలా బోనాల పండుగ విశిష్టతను కళ్ళకు కట్టినట్టుగా చూపించారు. ఇట్టి కార్యక్రమంలో పి నాగరాజు డైరెక్టర్ మరియు పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణన్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం పాల్గొనడం జరిగినది


# నేడే లాల్ దర్వాజా బోనాలు.

**- ముస్తాబైన లాల్దర్వాజా సింహవాహిణి మహంకాళి ఆలయం.**

**- పెద్ద సంఖ్యలో అమ్మవారికి బోనాలను సమర్పించనున్న భక్తులు.**

**- బోనాల్లో పాల్గొననున్న ప్రముఖులు.**





**చాంద్రాయణగుట్ట,:** ఆషాఢ మాసం బోనాల జాతర ఉత్సవాలలో ప్రధాన ఘట్టమైన బోనాల సమర్పణకు లాల్ దర్వాజా సింహవాహిణి మహంకాళి ఆలయం వద్ద అన్ని ఏర్పాట్లు చేశారు. ఆదివారం ఉదయం నుంచి భక్తులు బోనాలను సమర్పించనున్న నేపథ్యంలో ఆలయానికి రెండు వైపులా బోనాల క్యూ కోసం ఇనుప రాడ్లను ఏర్పాటు. చేశారు. శనివారం ఉదయం నుంచే జీహెచ్ఎంసీ సిబ్బంది ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలీసులు కూడా ఆలయ పరిసరాలలో బారీ కేడ్లను ఏర్పాటు చేశారు. అమ్మవారికి మట్టి కుండలో బోనం సమర్పించడం ఆనవాయితీగా వస్తున్న నేపథ్యంలో కుండల క్రయ విక్రయాలు కూడా పెద్ద ఎత్తున కొనసాగాయి. బోనాన్ని అలంకరించేందుకు మామిడి ఆకు, వేపాకు తదితర సామాగ్రిని కూడా భారీగా విక్రయించారు. శనివారం లాల్ దర్వాజా మహంకాళి అమ్మవారిని భక్తులు భారీగా తరలివచ్చి దర్శనం చేసుకున్నారు.దేవి అభిషేకంతో బోనాలు ప్రారంభం.లాల్ దర్వాజా సింహవాహిణి మహంకాళి ఆలయంలో ఉదయం నిర్వహించే దేవి అభిషేకం అనంతరం బోనాల సమర్పణ ప్రారంభమవుతోందని ఆలయ చైర్మన్ బి. మారుతి యాదవ్ తెలిపారు. ఈ బోనాల ఉత్సవాలలో కేంద్ర, రాష్ట్ర మంత్రులతో పాటు ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఆలయ కమిటీ తరపున భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు. కన్నుల పండువగా జరిగే లాల్ దర్వాజా సింహవాహిణి మహంకాళి ఆలయ బోనాల జాతర ఉత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన కోరారు. కాగా బోనాలు తీసుకొచ్చే మహిళలు మాత్రమే క్యూ లైన్ లో రావాలని ఆలయ భక్తులకు ఆయన సూచించారు. సాధారణ భక్తుల కోసం మరొక లైను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

